



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబరు 30, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# సినిమా ముందుంది

## ఇప్పటిదాకా చూసింది ట్రైలర్ మాత్రమే.. దర్యాప్తు బృందాల వద్ద చాలా విషయాలు

**గంటలు గంటలుగా ఆడియో క్లిప్‌లున్నాయి**

**త్వరలోనే అన్ని విషయాలు బయటికొస్తాయి**

**టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**శిశుపాలుడిలా తప్పులు చేస్తున్న బీజేపీ**

**మునుగోడు నియోజకవర్గ ప్రజలే శిక్షించాలి**

**14 మంది ప్రధానమంత్రుల హయాంలో..**

**దేశానికి అయిన అప్పు రూ.55 లక్షల కోట్లు**

**మోదీ హయాంలోనే 80 లక్షల కోట్ల అప్పు**

**వంటగదిలో మంట పెడుతున్న ప్రధాని**

**జనంపై పెట్రో ధరల పెంపు బాంబు: కేటీఆర్**

**బీజేపీపై చార్జిషీట్ విడుదల చేసిన మంత్రి**

హైదరాబాద్ : టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంలో ఇప్పటిదాకా చూసింది ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని ఓ బహిరంగ వేదికలో మాట్లాడుతూ ఆయన అన్నారు. దర్యాప్తు బృందాల వద్ద చాలా విషయాలున్నాయని, గంటలు గంటలుగా మాట్లాడిన ఆడియో క్లిప్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే అన్ని విషయాలూ బయటికొస్తాయన్నారు. ఇక శిశుపాలుడిలా.. బీజేపీ కూడా చేయాల్సిన తప్పులన్నీ చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. శిశుపాలుడిని శ్రీకృష్ణుడు దండించినట్లుగా.. బీజేపీని మునుగోడు ప్రజలే శిక్షించాలని అన్నారు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని ధనబలంతో కొనాలనుకుంటున్న జూటా, జుమ్లా బీజేపీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో శనివారం బీజేపీపై చార్జిషీట్‌ను కేటీఆర్ విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనేక అంశాలపై ప్రజల తరఫున బీజేపీపై ఈ చార్జిషీట్‌ను పెడుతున్నామన్నారు. బొక్కలు వంగి, బతుకులు క్రుంగి, లక్షల మంది జీవచ్ఛవాలుగా మారితే కేంద్రంలో అధికారం వెలగబెట్టిన బీజేపీ పట్టించుకున్న పాపాన పోలేదు. నాటి ప్రధాని వాజపేయి టేబుల్ మీద ఫ్లోరైడ్ బాధితుడు అంశాల స్వామిని పడుకోబెట్టి గోడు వెళ్లబోసుకున్నా కనికరించలేదు. మంచినీళ్లు ఇచ్చే ప్రయత్నమే చేయలేదు. ఫ్లోరైడ్ మహమ్మారిని మట్టుబెట్టే మిషన్ భగీరథకు రూ.19 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసినా చిల్లిగవ్వ ఇవ్వలేదు. చిన్న కంపెనీకి ఓనర్‌ను అని చెప్పుకొన్న రాజగోపాల్‌రెడ్డికి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు ఇచ్చారు. మర్రిగూడలో 300 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని 2016లో నాటి కేంద్ర ఆరోగ్యమంత్రి, నేటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు హామీ ఇచ్చి అమలు చేయలేదు. చేనేతపై పన్ను వేసిన తొలి ప్రధాని మోదీ. బట్టలు నేసేవాళ్ల పొట్ట కొట్టడమే లక్ష్యంగా చేనేతపై 5శాతం జీఎస్టీ వేసి.. దానిని 12 శాతానికి పెంచాలనే దుర్మార్గపు ఆలోచన చేసింది. ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు, బీమా రద్దు, ఇళ్లు–షెడ్ పథకం రద్దు, పొదుపు నిధి రద్దు, ముడినూలుపై సబ్సిడీ 40 నుంచి 15 శాతానికి తగ్గింపు.. నేతన్నను దెబ్బతీసింది. నారాయణపేటలో హ్యాండ్లూమ్ పార్క్ పెడతామని అమిత్‌షా ఇచ్చిన హామీ అటకెక్కింది. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో అక్కడ హ్యాండ్లూమ్ పార్కు పెడతామని చెప్పి.. తట్టెడు మట్టి కూడా తీయలేదు.

## ముగ్గురు నిందితులు లొంగిపోవాలి

**లేకుంటే పోలీసులు అరెస్టు చేయవచ్చు: హైకోర్టు**

**'రిమాండ్‌కు నో' అన్న దిగువ కోర్టు ఆదేశాల కొట్టివేత**

**దిగువ కోర్టు ఆదేశాలు చట్ట సమ్మతమైనవే**



హైదరాబాద్ : మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో నిందితులు రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజి సైబరాబాద్ పోలీసుల ఎదుట లొంగిపోవాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వారు లొంగిపోకపోతే అరెస్టు చేసేందుకు పోలీసులకు అనుమతినిచ్చింది. నిందితుల రిమాండ్ కోసం కింది కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించింది. పోలీసుల రిమాండ్ రిపోర్టును తిరస్కరిస్తూ ఈనెల 27న హైదరాబాద్ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ల ప్రకారం అన్ని లాంఛనాలు పూర్తైన తర్వాత నిందితులకు రిమాండ్ విధించాలని దిగువ కోర్టుకు ఆదేశాలు జారీచేసింది. ముగ్గురు నిందితుల రిమాండ్‌కు గురువారం ఏసీబీ కోర్టు నో చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు హైకోర్టులో శుక్రవారం క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై జస్టిస్ సుమలత ఏకసభ్య ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది వేదుల శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. దిగువ కోర్టు ఇచ్చిన రిమాండ్ రిజెక్షన్ ఆర్డర్ చట్ట సమ్మతమైనదేనని.. 'అర్నేశ్ కుమార్ వర్సెస్ బీహార్', 'సత్యేంద్రకుమార్ అంటిల్ వర్సెస్ సీబీఐ' కేసుల్లో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇవ్వకుండా.. ఏకపక్షంగా అరెస్టు చేయడం సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధమని పేర్కొన్నారు. సరైన కారణాలను వివరించకుండా సైబరాబాద్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని.. పోలీసులు చూపిన కారణాలపై దిగువ కోర్టు సంతృప్తి చెందలేదు కాబట్టే రిమాండ్ రిజెక్ట్ అయిందని తెలిపారు. ప్రభుత్వం దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌కు విచారణార్హత లేదని.. దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలు తుది ఆదేశాలు కాదని తెలిపారు.

# 'సంస్థాన్' ప్రజలు బీజేపీ వైపేనా?

**సంస్థాన్‌లో మంత్రి గంగుల ప్రచార ఎత్తుగడను అట్టర్ ఫ్లాప్**

**సత్ఫలితాలు ఇవ్వని కుల సంఘాల మీటింగ్ లు**

**సంస్థాన్ ప్రజలను ఆకట్టుకొని మర్రి జనార్ధన్ రెడ్డి ప్రచారం**

**టిఆర్ఎస్ లో చేరిన కార్యకర్తలను పట్టించుకునే వాళ్లే కరువు**

**ప్రచారంలో పాల్గొన్న వారికి**

**డబ్బులు పంచడంలో కాలయాపన**

**నారాయణపురం లో ఏకపక్షంగా బిజెపికి మెజారిటీ**

**( గొల్లూరి గణేష్ సాగర్) యాదాద్రి, వార్తా మిర్రర్ ప్రతినిధి**



గ్రామానికి ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే కు టిఆర్ఎస్ నాయకత్వం బాధ్యతలను అప్పగించి ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ, సంస్థాన్ నారాయణపురంలో సత్ఫలితాలను ఇస్తున్నట్లుగా కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీకి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి లకు టిఆర్ఎస్ నాయకత్వం ప్రచార బాధ్యతలను అప్పగించి, పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గెలుపుకు కృషి చేయాలని ఆదేశించింది. అయితే మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రచార ఎత్తుగడలు సంస్థాన్ నారాయణపురం లో అట్టర్ ఫ్లాప్ గా మిగిలాయి. మంత్రి, ఎమ్మెల్యే ఇన్చార్జులుగా వ్యవహరిస్తున్నప్పటికీ, సంస్థాన్ నారాయణపురం లో బీజేపీ లోకి, టిఆర్ఎస్ కార్యకర్తల వలసలను నిలువరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులను, ముఖ్య కార్యకర్తలను పరిగణలోకి తీసుకోకుండా, మంత్రి... ఎమ్మెల్యేలు తమ అనుచరులు 50 మందితో ప్రచారం నిర్వహిస్తూ, స్థానిక నేతలను కార్యకర్తలను దూరం పెడుతున్న ఎత్తుగడలు ఫలించడం లేదంటున్నారు. టిఆర్ఎస్ సభలు, సమావేశాలు కుల సంఘాల సమ్మేళనాలతో పాటు 100 మంది ఓటర్లకు ఒక టీం ఏర్పాటు చేసినా, సంస్థాన్ ప్రజల ఆదరణ పొందడంలో మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదరణ పొందలేకపోతున్నారని స్థానికులు అంటున్నారు. డబ్బులు ఖర్చు పెట్టి కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటుచేసిన ఏ కులం మద్దతును టీఆర్ఎస్ పొందలేకపోవడం విచిత్రంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. నారాయణపూర్ గ్రామం అంతా ఇతర ప్రాంత నాయకుల ప్రచారాలు చేయడంతో, గ్రామ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీకి సంబంధాలే లేకుండా పోయినట్లు కనిపిస్తోంది . ఇంటింటికి ప్రచారం చేపట్టిన ఇతర ప్రాంతాల నాయకులు గ్రామ అభివృద్ధి, ఇస్తున్న హామీలను గ్రామ ప్రజలు పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎవరో స్థానిక ప్రజలకు తెలియదని అందుకే ప్రజలకు పరాయి టిఆర్ఎస్ నాయకులకు గ్రామ ప్రజలు చేరువ కాలేకపోతున్నారని అంటున్నారు . ఇక సంస్థాన్ నారాయణపురంలో బిజెపి స్థానిక నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, ప్రజలను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి స్థానిక నేతలు, గ్రామ అవసరాలను గమనించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారని చెబుతున్నారు.. అందుకే మెజారిటీ గ్రామ ప్రజలు స్థానిక బిజెపి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నట్లుగా కనిపిస్తోందని పలువురు పేర్కొంటున్నారు.

# అభ్యర్థుల కొంపముంచుతున్న పీఏలు

**బూతు నేతల అందిస్తున్న డబ్బులో ఒక అభ్యర్థి పీఏ కోత?**

**ఓటర్లకు ఏర్పాటుచేసిన విందు సమావేశాల్లోనూ చేతివాటమా??**

**పీఏల నిర్వాకంపై మండిపడుతున్న ద్వితీయ శ్రేణి నేతలు**

**(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )**



మునుగోడు ఉప ఎన్నిక లో విజయం కోసం ప్రధాన పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి . డబ్బు, మద్యం ఏరులై పారుతుంది. ఈ ఉప ఎన్నికను అధికార టీఆర్ఎస్, బీజేపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి . ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని అటు టిఆర్ ఎస్, ఇటు బీజేపీ నాయకత్వం పట్టుదలగా ఉంది. కానీ మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీ ఏ ), బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు (పీ ఏ లు ) వ్యవహార శైలిపై ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వం గుర్రు గా ఉన్నారు. పీఏల తీరు వల్ల అభ్యర్థుల కొంప మునిగే ప్రమాదం లేకపోలేదన్న వాదనలు లేకపోలేదు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పీ ఏ ఉపేందర్ రెడ్డి చేతివాటం ఆ పార్టీ కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. మునుగోడు ఉప ఎన్నిక ఖర్చంతా అధికార పార్టీ నాయకత్వమే భరిస్తోందన్న వాదనలు లేకపోలేదు. పార్టీ నాయకత్వమే ఖర్చు భరిస్తున్న బూతు స్థాయి నేతలకు అందించే డబ్బులలో కోత పెట్టడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం తో రగిలి పోతున్నారు. ప్రతీ రోజూ ఎన్నికల ప్రచారం నిర్వహించే పార్టీ బూత్ స్థాయి కార్యకర్త లకు ఖర్చుల నిమిత్తం 20 నుంచి 50 వేల రూపాయల వరకు ముట్ట జెబుతుంటారు. ఈ డబ్బును పంపిణీ చేసే బాధ్యత పార్టీ నాయకత్వం అధికార పార్టీ అభ్యర్థి పీ ఏ కు పార్టీ నాయ కత్వం అప్పగించినట్లు తెలుస్తోంది.. ఇదే అదనుగా, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఉపేందర్ రెడ్డి చేతివాటాన్ని ప్రదర్శిస్తూ... బూతు స్థాయి కార్యకర్తలకు పంపిణీ చేసే డబ్బులలో చేతివాటాన్ని ప్రదర్శిస్తూ రెండు నుంచి ఐదువేల రూపాయల వరకు కోత విధిస్తున్నారని మర్రిగూడ మండలానికి చెందిన ఒక గ్రామ బూతు స్థాయి ఇన్చార్జి తెలిపారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను మచ్చిగా చేసుకునేందుకు విందు వినోద కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత సహాయకులకు అప్పగిస్తున్నారు. ఇదే అదనుగా వ్యక్తిగత సహాయకులు విందు వినోద కార్యక్రమాల నిర్వహణలో తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ... విందు వినోద కార్యక్రమాలకు హాజరయ్యే ఓటర్లను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా పెద్ద అంబర్పేటలో నిర్వహించిన విందు వినోద కార్యక్రమంలో హాజరైన ఓటర్లకు చాలీచాలని ఏర్పాట్లు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది..



## నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి :ఎమ్మెల్యే మైనంపల్లి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శని వారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ లో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య,ఏఈ శ్రీకాంత్,డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, జి ఎన్ వి సతీష్ కుమార్, బాబు,నరెష్ కుమార్,నవీన్ యాదవ్,ఎస్ ఆర్ ప్రసాద్, ఉపేందర్,జంగరాజు, మోహన్ రెడ్డి,సంతోష్ రాందాస్,బ్రమ్మయ్య,మురళీదర్‌రావు,వెంకు,శ్రీధర్,శంకర్ రావు, ఉమపతి, రాము, రాజిరెడ్డీ, భాస్కర్, శ్రీధర్ మేరు,మల్లేష్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీని కలిసిన పోచంపల్లి చేనేత నాయకులు

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 29 : మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర లో చేనేత కార్మికుల సమస్యలపై రాహుల్ గాంధీ నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రమేయంతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని కలిసి పలు చేనేత సమస్యలపై వివరించి వినతి పత్రాన్ని అందించారు. రాహుల్ గాంధీతో చెప్పిన సమస్యలు చేనేతపై పూర్తిస్థాయిలో జీఎస్టీ ఎత్తివేయాలి.చేనేత వస్త్రాలపై మనుగడకే ప్రశ్నార్ధకమైన చేనేత ప్రింట్ చీరలను మార్కెట్లో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి నూలుపై కేంద్రం అందించే 10% సబ్సిడీ మరియు రాష్ట్రం అందించే 40% సబ్సిడీ నెల నెల అందించే పూర్తిస్థాయి లో చేనేత కార్మికులకు అందేలా చూడాలి ఐసిఐసి లాంబార్డ్ ద్వారా ఉచిత వైద్య సదుపాయాలను మళ్లీ పునరుద్ధరించాలి.కేంద్రంలో హ్యాండ్లూమ్ బోర్డును ప్రభుత్వం పూర్తిస్థాయిలో తొలగించింది వెంటనే హ్యాండ్లూమ్ బోర్డు పునరుద్ధరించాలి.రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని.రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి.కార్మికులకు పని అందేలా చూసి చేనేత కార్మికుల తయారైన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని అంతేకాక మిగిలిపోయి ఉన్న స్టాక్ రిబేట్ 20% సబ్సిడీ అందించేలా ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్. టై అండ్ డై ప్రధాన కార్యదర్శి భారత లవ కుమార్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ . చేనేత నాయకులు పున్న గణేష్ శ్రీశైలం ఉన్నారు.



## జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్యకు సొసైటీ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసిన లోకనబోయిన రమణ ముదిరాజ్

యాదాద్రి వార్త మిర్రర్ : తిప్పర్తి మండల్ గడ్డి కొండారం గ్రామానికి చెందిన చెరువుకుంటలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గా రిజిస్ట్రేషన్ చేసి ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వం కల్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య కి దరఖాస్తు అందజేసిన టీ ఆర్ ఎమ్మెస్ రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని చెరువులో ఎన్నో ఏండ్ల నుంచి చాపలు పట్టి జీవనం గడుపుతున్న మత్స్యకార సోదరులు 30 మందికి నూతన చెరువు సొసైటీ ఏర్పాటు చేసి సభ్యత్వాలు కల్పించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర కోశాధికారి సింగారం మల్లయ్య ముదిరాజ్, జిల్లా యువత టీఆర్ఎస్ అధ్యక్షుడు కుంభం సూర్య ముదిరాజ్,కె శ్రీను, మేకల సైదులు, టీ సైదులు, బీ రాములు, కే సైదులు, ఎన్ లింగయ్య, ఎన్ నరేష్, మహేష్, టీ శ్రీను, బీ రమేష్, ఎన్ చంద్రయ్య పాల్గొన్నారు.



## దళితబంధు కారును ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన కొప్పు రఘు కి దళిత బంధు కింద మంజూరైన నూతన వాహనం కారును డ్రైవ్ చేసి ప్రారంభించి లబ్ధిదారురునికి అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత మాడుగుల మండలం కలకొండ గ్రామ శ్రీశైలం గారికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 38,500/- రూపాయల చెక్కును అందచేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అవురుపల్లి విద్యార్ధులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ పంపిణీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

## జడ్పీటిసి ఉప్పల వెంకటేష్



అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి అవురుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ అవురుపల్లి నందు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత ఉప్పల వెంకటేష్ జడ్పిటిసి 214 మంది విద్యార్థులకు డ్రస్సులు అందజేత గతంలోనే ట్రస్టు ద్వారా బాత్రూంల నిర్మాణం విద్యార్థులకు తాగునీటి కోసం నూతనంగా వాటర్ ప్యూరర్ బహకరణకు హామీ మరియు నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ రాథోడ్ పాఠశాలకు ఐదు ఫ్యాన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు ఘనంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆమన్ గల్ మండలంలోని అవురుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి వరకు 214 మంది విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లో పంపిణీ చేయడంతో ఆ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఉప్పల ట్రస్ట్ అధ్వర్యంలో 214మంది ఆకుతోటపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక42, జిల్లా పరిషత్172 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ చేయడంతో గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏకరూప దుస్తులను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు- అలివేలు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాడుగుల ఎంపీపీ పద్మారెడ్డి ఆమనగల్ శృతిలయ కల్చరల్ చైర్మన్ చిత్తరంజన్ దాస్, తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, నర్సంపల్లి సర్పంచ్ హనుమాన్ నాయక్, నాయకులు సురేష్ గౌడ్, శ్రీశైలం,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు

# ఆటో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్

## 30 లక్షలు విలువచేసే 21 ఆటోలో స్వాధీనం: డీసీపీ రక్షిత కె మూర్తి



వార్త మిర్రర్, మల్కాజ్గిరి : రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల లోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కింగ్ చేసిన ప్యాసింజర్ ఆటోలు దొంగిలించి కర్ణాటక ప్రాంతంలో విక్రయిస్తున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 30 లక్షలు విలువచేసే ఇరవై ఒక్క ఆటోలను స్వాధీనం చేసుకున్న సంఘటన మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మల్కాజ్గిరి డిసిపి రక్షిత మూర్తి వివరాలు వెల్లడించారు. కర్ణాటక గుల్బర్గా ప్రాంతానికి చెందిన మగనూర్ శ్రీనివాస్ వృత్తిరీత్యా ఆటో డ్రైవింగ్ చేస్తూ మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మౌలాలి లో నివాసముంటున్నాడు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో తాగుడుకు బానిసై దొంగతనాలు చేయడం ప్రారంభించినట్లు డిసిపి తెలిపారు. గుల్బర్గా ప్రాంతానికి మునావర్ బేగ్, అన్వర్ బేగ్, జావీద్ తో కలిసి దొంగతనాలు ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నాడు. పార్కింగ్ చేసిన ఆటోలను ఎంచుకొని దొంగిలించి గుల్బర్గా ప్రాంతానికి తీసుకువెళ్లి వాటికి ఇంజన్, చేసి నెంబర్ మార్చి రంగులు వేసి విక్రయిస్తున్నట్లు డిసిపి తెలిపారు. నిందితుల సెల్ ఫోన్ సిగ్నల్, సీసీ పుటేజీ ఆధారంగా మల్కాజిగిరి పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి శనివారం నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 21 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన మల్కాజ్గిరి పోలీసులను అభినందించిన డి సి పి వారికి రివార్డులు అందజేశారు. సమావేశంలో మల్కాజ్గిరి ఎసిపి పీ నరేష్ రెడ్డి, సీఐ బి జగదీశ్వర్ రావు, కృష్ణ మసూర, కే యాదగిరి, జీ లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాకు కరోనా సోకిందని కాలనీ వాసులు ఎవరు అధైర్యపడొద్దు..దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 29 : నాకు కరోనా సోకిందన్న విషయం తెలిసి నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నట్టు నా దృష్టికి రావడం జరిగింది. అలాగే రిజిస్ట్రేషన్ సమస్యపై 4-5 రోజుల్లో పరిష్కారం రానున్న సమయంలో నాకు కరోనా రావడంతో సదరు కాలనీ వాసులు పరిష్కారం వాయిదా పడవచ్చు అవకాశం ఉందని భావించినట్టు తెలియడంతో నేడు సదరు కాలనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి తనకు 4-5 రోజుల్లో ఆరోగ్యం కుదుటపడుతుందని ఒక వేళ బయటకు రాలేని పరిస్థితి ఉన్నా కాని పరిష్కారం వాయిదా వేసే సమస్యే లేదని గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కావలసిన జీవో ఇచ్చి ముగింపు పలకుతారని కోరడమైనది. ఈ సమావేశానికి సంబంధించి కాలనీ వాసులు పూర్తి భాధ్యత తీసుకుని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ సమావేశంలో శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముందస్తు చర్యలో భాగంగా వచ్చిన ప్రతినిధులతో భౌతిక దూరం పాటిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేయడమైనది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి,నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,న్యూటన్,యువజన విభాగం అధ్యక్షులు రాఘవేందర్ పోగుల రాంబాబు గుజ్జ జగన్ మోహన్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మరియు నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరు పైచిలుకు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు

## డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

## రైతన్నలారా దళారులను నమ్మి మోసపోవద్దు



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని డీసీసీబీ డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ అధ్యక్షతన పాలకవర్గంతో కలిసి 13వ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా పిఎసిఎస్ వెంకటేష్ మాట్లాడుతూ...మరో 10రోజుల్లో ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో 6పైచిలుకు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మద్దతు ధర పొందాలన్నారు.రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిదంగా రైతులకు కావలసిన ఋణ సదుపాయాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ధోనాధుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, డోల్య నాయక్, శ్రీపాల్,వెంకటయ్య, అరుణ అంజిరెడ్డి,జంగమ్మ,చేగురి వెంకటేష్, రమేష్, సీఈఓ దేవేందర్,సిబ్బంది పాల్గొన్నారు

## విధుల్లో గుండెపోటుతో జలమండలి ఉద్యోగ మృతి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 29 : విధి నిర్వహణలో ఉన్న జలమండలి ఉద్యోగి గుండెపోటుతో మృతి ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో ని సాయంత్రం ఈ ఘటన జరిగింది సాహెబ్ నగర్ జలమండలి క్వార్టర్స్ లో నివాసముండే ఎస్ నవీన్ సాహెబ్ నగర్ జిల్లా మండలి విభాగంలో పనిచేస్తున్నాడు ఎన్టీఆర్ నగర్ జలమండలి విభాగం లోని సంప్ లోని విద్యుత్ మోటార్ పనిచేయకపోవడంతో మరమ్మతుల కోసం నవీన్ను అక్కడికి పిలిపించారు తిరుపతి స్లోమానాయక్ తో కలిసి మోటార్ మరమ్మతులు చేసిన నవీన్ కుమార్ సాయంత్రం 4.గంటలకు చాతి నొప్పి రావడంతో కింద పడిపోయాడు ఇది గమనించిన తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం వెంటనే కొత్తపేటలో ఓజోన్ హాస్పిటల్ తరలించారు వైద్యులు పరీక్షించి గుండెకు సిపిఆర్ చేసిన స్పందన లేకపోవడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు సమాచారం అందుకున్న ఎల్బీనగర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ తరలించారు ముతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు కాగా నవీన్ కుమార్ విద్యుత్ షాక్ తో మరణించడం కుటుంబ సభ్యులు ఆరోపించారు నవీన్ కుమార్ గుండె నొప్పితో చనిపోయాడా లేక గతంతో చనిపోయాడా అనేది పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాక తెలుస్తుంది పోలీసులు తెలిపారు



## ముఖ్యమంత్రి మిర్యాలగూడను జిల్లాను ప్రకటించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన సమితి డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల ప్రచారానికి వస్తున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ మిర్యాలగూడ జిల్లా ప్రకటన విషయమై ప్రకటన చేయాలని, మిర్యాలగూడ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని జిల్లా సాధన సమితి నాయకులు జ్వాలా వెంకటేశ్వర్లు,చేగొండి మురళి లు డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు ఉద్యమం 100 రోజుల నుండి శాంతియుతంగా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకమన్నారు. జులై 27 న ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రంతో ప్రారంభించి ర్యాలీలు, ధర్నాలు, చైతన్య కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఉద్యమంలో ప్రజలు పెద్దమొత్తంలో పాల్గొంటున్నారని ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని కోరారు. జిల్లా ఏర్పాటు సమయంలో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి న్యాయం చేయాలని కోరారు.లేనిపక్షంలో జిల్లా ఏర్పాటు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సైదా నాయక్, అంజయ్య, నీలకంఠం నాయక్, శ్రీనివాస్, కృష్ణ నాయక్, లింగా నాయక్, మోసిన్ అలీ, శ్రీను నాయక్,కిషన్ నాయక్ పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్

### పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని చల్లం పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నిన్న సాయంత్రం అని మూల సాయిలు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చల్లం పల్లి చేరుకొని మృతుడు అనిముల సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాయిలు పార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయిలు కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా సర్పంచ్ కృష్ణ యాదవ్ 5000 రూపాయలు, ఎంపిటిసి మంజులచంద్రమౌళి 2000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, సర్పంచ్ కృష్ణ యాదవ్, మాజీ ఎంపిటిసి మల్లమ్మ రమేష్, డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు ఈ మల్లమ్మ, కాళిదాసు, చారి, నాయకులు శ్రీశైలం, వెంకటేష్, బాలయ్య, నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించిన ఐక్యతా పౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని పోశమ్మ గడ్డ తాండాకు చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో మృతిచెందారు మృతుని కుటుంబ సభ్యులను ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి మృతి చెందిన లక్ష్మణ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందచేసిన 5000/రూపాయలను కుటుంబ సభ్యులకు సర్పంచ్ వరలక్ష్మి పంతులు నాయక్ అందించారు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లక్ష్మణ్ నాయక్‌తోపాటు ఉన్నారు




## భారత్ జోడోయాత్రను విజయవంతం చేయడానికి వెళ్లిన చింతలపల్లి కార్యకర్తలు

అమన్ గల్ వార్త మిర్రర్ అక్టోబర్ 29 : కల్వకుర్తి నియోజకవర్గం చింతలపల్లి గ్రామం నుండి రాహుల్ గాంధీ జోడోయాత్రని విజయవంతం చేయడానికి వెళ్లిన మండల కార్యకర్తలు కొప్పు కృష్ణయ్య సుదర్శన్ చంద్రయ్య గ్రామ కార్యకర్తలు అధ్యక్షులు కొప్పు సాయిలు ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి కృష్ణారెడ్డి పెద్ద బాలయ్య గద్ద రాములు కల్లెపోగు రాములు కానుగుల బాలరాజ్ జంగయ్య వెంకటయ్య బయలుదేరడం జరిగింది




## అమరులైన పోలీసుల స్మరిస్తూ సీఐ శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందజేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ : విధి నిర్వహణలో అసువులు బాసిన ఎందరో పోలీసుల త్యాగాన్ని స్మరించుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్ పాషా అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ సీఐ శ్రీనివాస్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్లో పోలీస్ సలాం అని త్యాగాలను తెలియజేస్తూ అమరులైన పోలీసుల స్మరిస్తూ రాసిన జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పాషా దేవరకొండ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం ధనమాన ప్రాణాలకు రక్షణగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు సైతం కోల్పోయిన అమరులను అక్టోబర్ 21 నుండి 31 వరకు వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సేవలను కొనియాడుతున్నట్లు వారు తెలిపారు .సలాం పోలీస్ జ్ఞాపక అత్యద్భుతంగా ఉన్నదని అందులో పోలీసుల యొక్క వీధి ప్రజలకు రాత్రి అనక పగలనకా అందించే ఫ్రెండ్లీ పోలీస్ స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల కోసం కంటికి రెప్పలా కాపలా కాసిన పోలీసుల సేవలను మరవరాదని అన్నారు .ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ జున్నిద్దయ్య బిక్షమయ్య రాజేష్ యాదమ్మ రమ కైసర్ అల్తాఫ్ అరుణ్ శ్రీను బొజ్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒకరు భక్తి బావని అలవార్చుకోవాలి

### వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు 5.00.000రూపాయలు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలో వీరభద్ర స్వామి ఆలయానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి 5.00.000 రూపాయలు ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి వీరభద్ర స్వామి దేవాలయ స్థలానికి చేరుకొని భూమి పూజ చేయడం జరిగింది ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచనికి ముందుగానే ఏమి జరుగపోతుందాని గ్రయించి భవిషత్తు కాలజ్ఞానీ రచించిన మహనీయులు శ్రీ పోతులూరి విర్రబ్రహ్మేంద్ర స్వాములవారు అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి విర్రబ్రహ్మేంద్ర స్వామీ దేవాలయములో ఐక్యతా ఫౌండేషన్ ద్వారా అయిదు లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను వెల్దండ గ్రామ సర్పంచ్ యన్న0 భూపతి రెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ తొ కలిసి రాఘవేందర్ రెడ్డి భూమి పూజ పనులన ప్రారంభిచ్చినారు ఈ సందర్బంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి పనులలో నన్ను భాగస్వామి గా చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు భక్తి ద్వారానే ముక్తి లభిస్తుందని దైవానుగ్రహాన్ని ప్రతి ఒక్కరు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి సురేష్ రెడ్డి నారాయణ నాయక్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య అలీ మిర్యాల రాజయ్య పద్మ అన్నదానం కృష్ణయ్య పాండు రామాచారి శ్రీశైలం ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ కొండల్ జగన్ మహేష్ రాహుల్ నాయక్ తోపాటు ఉన్నారు

# శ్రీ కంఠమహేశ్వర దేవాలయానికి 250 మీటర్ల సిసి రోడ్డు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి 250 మీటర్ల సిసి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆలయాలను నిర్మించాలని సంకల్పంతో దేవాలయాలను కట్టడంలో నేను కూడా అందులో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అలాగే గౌడ సంఘం నన్ను పిలిపించినందుకు మరియు శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా ఐక్యత ఫౌండేషన్ కి ఉంటాయని అలాగే గౌడ సంఘం కార్యకర్తలు ప్రజలు అందరు నా వెన్నంటే ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ దేవాలయ కమిటీ అధ్యక్షులు చుక్క ఆల్లాజి గౌడ్. సెక్రెటరీ గంగా రవీందర్. ఉపాధ్యక్షులు పల్లి నారాయణ గౌడ్. దూసకంటి యాదయ్య గౌడ్. చుక్క నిరంజన్ గౌడ్. సలహాదారుడు గజేయ్ చలమంద రాజు గౌడ్. గజ్జే బాలకృష్ణ గౌడ్. చుక్క వెంకటయ్య గౌడ్. సతీష్ సుబ్బు జంగారెడ్డిపల్లి పరమేష్ గౌడ్. ఐక్యత ఫౌండేషన్ కార్యకర్తలు కొండల్ జగన్ చంద్రశేఖర్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీపీఐ, సీపీఎం నాయకులకు స్వాగతం పలికిన టిఆర్ఎస్ దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

### రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్లి

### దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



నాంపల్లి అక్టోబర్ 29 వార్త మిర్రర్ :: మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నాంపల్లి మండలం స్వామివారి లింగోటం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా సిపిఐ, సిపిఎం నాయకులు కూడా ప్రచారం చేస్తూ వారితో దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ స్వాగతం పలికి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వారితో అక్కడ జరుగుతున్న ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని వారికి ఆయన సూచించారు. అలాగే బీజేపీ పార్టీ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించి ఈ ఎన్నికల్లో వారికి గట్టి బుద్ధి చెప్పాలని ప్రజలకు చెప్పాలి రవీంద్ర కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు గడపగడపకు చేరుతున్నాయి అని ఆయన తెలిపారు. వచ్చేనెల 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.18,000 కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని బీడు భూములన్నీ సస్యశ్యామలమయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, సీపీఎం, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### క్వాలిఫై అయిన విద్యార్థులకు మెటీరియల్స్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్

### సిఐ జాలా ఉపేందర్ ఎస్సై సుందరయ్య



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణ్ గార్డెన్లో నిర్వహించిన ఎస్సై కానిస్టేబుల్ ఎగ్జామ్ లో క్వాలిఫై అయినా విద్యార్థులకు చేతనందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాకారం చేసుకునే దిశగా ప్రయత్నం చేయాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి పేర్కొన్నారు . ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్లో నిర్వహించిన ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతూ ప్రిలిమినరీ ఎగ్జామ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్, టిషర్ట్స్ ,షూస్ లను ఆమనగల్ సి ఐ ఉపేందర్,స్నేహహస్తం ఫౌండేషన్ ఫౌండర్ సీఐ చరమంద రాజు లతో కలిసి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత పక్క ప్రణాళికతో ప్రిపేర్ అవుతూ ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేయాలి. కన్న తల్లిదండ్రులకు ,పుట్టిన ఊరికి పేరు తెచ్చే విధంగా తమ తమ లక్ష్యాలను ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ సిఐ ఉపేంద్ర, స్నేహస్తం ఫౌండేషన్ ఫౌండర్ సీఐ శరమందరాజు, ఎస్సై సుందరయ్య ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ రెడ్డి ,సురేష్ రెడ్డి, కోచింగ్ ఆర్గనైజర్ అజీమ్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గన్నోజి సత్యం చంద్రశేఖర్ మల్లేష్ రమేష్ కొండల్, జగన్ ,రాఘవేందర్,తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజక వర్గం ముత్యంపేట నిజాం షుగర్స్ వద్ద వైయస్సార్‌టిపి మహాధర్నా

### నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ నీ వెంటనే తెరిపించాలని డిమాండ్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 29 : వైఎస్ షర్మిల వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు.నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ లను తెరిపిస్తం అంటూ కేసీఅర్ ఉద్యమంలో ఊదర గొట్టాడు 100 రోజుల్లో తెరుస్థం అంటూ మాట కూడా ఇచ్చాడు ఇప్పటి ఎన్ని వందల రోజులు అయ్యింది కేసీఅర్..? స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కూడా తెరిపిస్త అంటూ ఓట్లు వేయించుకున్నారు. తేరిపించక పోతే ఈ ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటా అని చెప్పాడు.ఈ గేటు కి ఆయన శవం కనిపిస్తుందా మరి..! బీజేపీ ఎంపీ కూడా తెరిపిస్తా అంటూ మోసం చేశారు సొంత ఖర్చుతో ఫ్యాక్టరీ తెరిపిస్తా అన్నాడుఒక్కడికైనా మాట మీద నిలబడే తత్వం లేదు ఒక్కడైనా మాట నిలబెట్టుకోవాలని సోయి కూడా లేదు.వీళ్ళా నాయకులు...వీళ్ళు మోసగాళ్లు...దుర్మార్గులు చెరుకు పంట మొత్తం నిజాం షుగర్స్ మీద ఆధారపడి ఉంది ఇది చెరుకు రైతుల ఆందోళన లక్షా 20 వేల ఎకరాల్లో గతంలో చెరుకు పండేది ఇప్పుడు కేవలం 10 వేల ఎకరాలకు పంట తగ్గిపోయిందిమూడు ఫ్యాక్టరీ లు ఓకే సారి మూసేశారు.కేసీఅర్ మొత్తం ప్రభుత్వ పరం చేస్తామని ఇచ్చిన హామీ ఏమయ్యింది.కనీసం ప్రైవేట్ పరం కూడా చేయలేదు.చంద్రబాబు 2002 లో గోకరాజు గంగరాజు అనే బడా వ్యాపారికి ఇచ్చాడు. అప్పుడే ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి.5 ఏళ్లలో 100 శాతం ప్రైవేటీకరణ అయ్యేలా చంద్రబాబు మోసం చేశారు. వైయస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రైవేటీకరణ ఆపివేశారు.వైఎస్సార్ ప్రభుత్వ పరం చేద్దాం అనుకున్నారు.2006లో మాజీ మంత్రి రత్నాకర్ రావు తో కూడిన కమిటీ వేశారు.2008 లో మాజీ మంత్రి కమిటీ రిపోర్ట్ ఇచ్చింది. ప్రైవేటీకరణ అనేది పెద్ద కుంభకోణం అని కమిటీ రిపోర్ట్ ఇచ్చింది.నిజాం షుగర్ వెనుక భూ కుంభకోణం దాగి ఉందని రిపోర్ట్ ఇచ్చారు.వైయస్సార్ బ్రతికి ఉంటే నిజాం షుగర్స్ పూర్తిగా ప్రభుత్వ పరంగా నడిచేవి.వైయస్సార్ మరణం తర్వాత అప్పటి కాంగ్రెస్ సైతం పట్టించుకోలేదు. 2014 లో ఎన్నికల్లో వెళ్ళేముందు కేసీఅర్ 100 రోజుల్లో అంటూ హామీ ఇచ్చారు.కేసీఅర్ కూడా ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యారు సీఎం అయ్యాక నిజాం షుగర్స్ ను తెరిపించడం లో పూర్తిగా విఫలం అయ్యారు. గత 7 ఏళ్లుగా చెరుకు రైతులు ఆశగా చూస్తున్నారు.ఇప్పుడు కేసీఅర్ పూర్తిగా చేతులు ఎత్తేశాడు. ఇప్పుడు రైతులు నడుపుకోండి అంటూ కొత్త సిద్ధాంతం చెప్తున్నారు. ఇదెక్కడి న్యాయం కేసీఅర్.రైతులు ఎలా నడుపుతారు...ప్రభుత్వానికి నడపడం చేతకానిది ..రైతులకు చేతన అవుతుందా.మహారాష్ట్ర వెళ్లి అధ్యయనం చేసి రండి అంటూ పంపరట.అక్కడ పరిస్థితులకు...ఇక్కడ పరిస్థితులకు పూర్తిగా భిన్నం.మహారాష్ట్ర లో ఎకరాకు 80 టన్నుల చెరుకు పండుతుంది. నిజాం షుగర్స్ లో 49 శాతం ప్రభుత్వ వాట ఉంది. 49 శాతం ఉంటే కేసీఅర్ ఎందుకు నడపడం లేదు. నష్టాలు వస్తె ప్రభుత్వం భరించలేదా.ఏ ఐ ఆర్ ఇండియా లాంటి కంపెనీలో నష్టాలు వస్తె సర్కారు భరించింది.చిన్న పాటి నష్టాలు వస్తె భరించలేరా.ప్రైవేట్ పరంలో ఉన్న వాటాను మీరు కొనొచ్చు కదా.కొన్నేళ్లలో పూర్తిగా నిజాం షుగర్స్ ను ప్రభుత్వ పరం చేయొచ్చు కాదా.గతంలో 67 కోట్లకు చంద్రబాబు అప్పనంగా నిజాం షుగర్స్ ను అమ్మేశాడు.ఇప్పుడు ఈ భూముల విలువ దాదాపు 3 వేల కోట్ల వరకు ఉంటుంది కదా. వేరే పంటలు వేయండి అని పూర్తిగా చెరుకు వ్యవసాయాన్ని నాశనం చేశారు.వరి వేసుకుంటే ఉరి అని చెప్పి చెరుకు కి ప్రాధాన్యత ఎందుకు తగ్గించారు.ఇప్పుడు చెరుకు పై కనీసం ప్రోత్సాహం కూడా లేదు. ఎక్కడో 100 కిలోమీటర్ల దూరం తీసుకు వెళ్లి అమ్ముకోవాల్సి న పరిస్థితి. చెరుకు పంట కి పెట్టుబడి తక్కువ.. వరి పసుపు కంటే ఎక్కువ రాబడి. ఇలాంటి పంట పై కేసీఅర్ ఎందుకు నిర్లక్ష్యం.వైయస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుంది..వెంటనే నిజాం షుగర్స్ ను తెరిపించండి.కాళేశ్వరం ప్రాజెక్టుల్లో లక్ష కోట్లు ఖర్చు పెట్టారు.. పనికి రాని ప్రాజెక్ట్ లక్ష కోట్లు పెట్టారు రైతుల కోసం ఒక 500 కోట్లు ఖర్చు పెట్టి నిజాం షుగర్స్ ను తెరిపించలేరా.100 కోట్లు లాస్ వస్తె భరించ లేరా.నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ లు తెరుచుకోవాలి. వైయస్సార్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుంది ఇప్పటి వరకు 49 శాతం పర్సంటేజ్ ఉంది ఇది ఎందుకు తెరుచుకొదో చూద్దాం నిజాం షుగర్స్ మళ్ళీ తెరుచుకోవాలి చెరుకు పంటకు పూర్వ వైభవం రావాలి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఎక్కడకో వెళ్లి ఆందోళనలు చేయడం కాదుమీరు తెలంగాణ బిడ్డలు అయితే వెంటనే ఈ ఫ్యాక్టరీలు తెరవండి. తెలంగాణ ప్రజల మీద హక్కు లేదా అని అడుగుతున్నాం100 రోజుల్లో తెరుస్తాం అని హామీ ఇచ్చారు కదామూసీ వేస్తుంటే కళ్ళు అప్పగించి చూశారు49 శాతం హక్కు ఉండి కూడా తేరిపించడం మీకు చేతకాలేదు షుగర్ ఫ్యాక్టరీ లో పని చేసే ఉద్యోగులు ఆందోళన చెందవద్దు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ లు తెరుస్థాం షుగర్ ఫ్యాక్టరీ లు తేరుస్తాం అని హామీ ఇస్తున్నాం అని తెలిపారు






## కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతోటే మునుగోడు అభివృద్ధి చెందింది

### సంస్కృతిక క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్. చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ పరిధిలోని ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రచార సభలో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం నీ మన మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్నారని మునుగోడు అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కరరావు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అభ్యర్థి చూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



## అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ధర్మ యుద్ధం చేస్తున్న రాజగోపాల్ రెడ్డి ని గెలిపించండి : పంతంగి సర్పంచ్ సత్యం

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో నాటి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ సత్యం మాట్లాడుతూ మునుగోడు అభి వృద్ధి కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ధర్మ యు ద్ధం చేస్తున్న రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని తెలిపారు కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పంతంగి గ్రామ ప్రజలు



## బీసీలు ఏకతాటిపై నిలబడి బిజెపిని గెలిపించండి మునుగోడు అభివృద్ధి చెందుతుంది

### మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

చౌటుప్పల్ వార్తమిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చౌటుప్పల్ మండలంలో నేలపట్ల ఎస్ లింగోటం ఆరెగూడెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ గెలిపించాలని కమలం పువ్వుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు



## సగరులను చట్ట సభలలో కూర్చోబెట్టడం కేవలం బీజేపీకే సాధ్యం

### హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజక వర్గం ఉపఎన్నికల్లో భాగంగా, సంస్థాన్ నారాయణపుం నందు నేడు బీజేపీ ఏర్పాటు సగర (ఉప్పర) ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గారు హాజరైనారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ వారికి సగర కులానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మంత్రి పదవిలో ఉన్న తన అధీనంలో ఉన్న శకనందు బడుగు బలహీనర్గాలకు ముఖ్యంగా సగర సంఘానికి శక్తి మేర సేవ చేశాను అయిన నా సహోదరులుగా మీకు ఇంకా ఏమి కావాలో నాకు తెలుసు. కొద్దిగా ఓపిక పట్టండి, కొద్దిరోజుల్లో తెలంగాణలో రాబోయేది మన బీసీల శ్రేయస్సుకోరే బీజేపీ ప్రభుత్వమే, తెరాసా తలకెక్కిన అహంకారాన్ని పోగొ ట్టడానికి మునుగోడు ఉపఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అతిథులుగా విచ్చేసిన పూర్వ ఎంపి రవీందర్ నాయక్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎంపి వెంకట్ తో కలిసి హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎగ్గని నర్సింలు, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ సగర, మేడ్చల్ జిల్లా బీజేపీ ఓ.బి.సి ప్రధానకార్యదర్శి, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సతీష్ సగర, నల్గొండ జిల్లా సంఘం అధ్యక్షులు లక్ష్మన్ సగర సగర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ విముక్త త్రాగునీరు అందిస్తున్న అపర భగీరథుడు కేసీఆర్

### మంత్రి కొప్పుల ఈశ్వర్



చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల పట్టణ మున్సిపల్ పరిధిలోని మిషన్ భగీరథ పైలాన్ పార్కులో ఏర్పాటు చేసినటువంటి కృతజ్ఞతా సభలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ

ఫ్లోరిన్ భూతానికి తీవ్రంగా నష్టపోయి చరిత్ర పుటల్లో మునుగోడు నియోజకవర్గం ఫ్లోరోసిస్ మహమ్మారి బారిన పడ్డ వేలాది కుటుంబాలకు అండగా మేమున్నాము అని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2014 పూర్వం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి ఫ్లోరోసిస్ సమస్యను శాశ్వతంగా ఎలా పరిష్కరించాలన్న ఆలోచనకు నాంది పలికి ఆ రోజే ఒక నిర్ణయానికి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చి మునుగోడు ప్రజల మనసులో ఒక స్థిర స్థాయిగా స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు.. ప్రతి ఒక్కరూ కెసిఆర్ గారి నాయకత్వాన్ని బలపరుచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు..

## పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చేసిన మంచి పనులే పాల్వాయి స్రవంతిని గెలిపిస్తాయి

### కేతావత్ భీల్యా నాయక్ , ప్రకాష్ రెడ్డి



మర్రిగూడ అక్టోబర్ 29 వార్తా మిర్రర్ : మునుగోడు నియెజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మర్రిగూడ మండలం లో బూత్ నెంబర్ 252,253, లలో ఏఐసీసీ సెక్రటరీ మాజి మంత్రి ప్రస్తుత కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీధర్ బాబు తొ కలిసి భూపాలపల్లి జీల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి,టీపీసిసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్, లేంకలపల్లి లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమం తో ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సేవలు మరువలేనివని మునుగోడులో ప్రతి గడప గడపలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన మంచి పనులే వారి కూతురు పాల్వాయి స్రవంతిని అత్యధిక భారీ మెజారిటీతో మునుగోడు నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తారని ఆయన అన్నారు.. కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని ఆయన తెలిపారు ప్రజలలో ఇప్పటికీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అంటే అందరికీ గౌరవం ఉందని ఆయన అన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనుల గురించి వివరించారు. శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి, గోషామహల్ ఇంచార్జీ తీవారి,మహేందర్ రెడ్డి, కోమటిరెడ్డి నరెందర్ రేడ్డీ,అన్నయ్య గౌడ్,మెతిరాం, జైపాల్ నాయక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి 1,00,116/ విరాళం అందజేసిన అంకం చంద్రమౌళి చంద్రకళ



దేవరకొండ అక్టోబర్ 29 వార్తా మిర్రర్ : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దేవరకొండ పట్టణంలో అత్యంత వైభవంగా గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం చేపట్టారు. గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ అభివృద్ధికి శనివారం నాడు అంకం చంద్రమౌళి చంద్రకళ దంపతులు తన వంతు సహాయంగా దేవాలయ కమిటీ పెద్దల సమక్షంలో 1,00,116/ రూపాయల చెక్కును గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ పెద్దలు ఆరంపల్లి నరసింహ సిరందాసు కృష్ణయ్య పానుగంటి మల్లయ్య దొడ్డి అశోక్ నరేందర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంలో భాగస్వామి అయ్యే అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దాతల సహకారము అభినందనీయం, ఈ దేవాలయ నిర్మాణంలో కొత్తవారు కూడా భాగ్య స్వాములు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# తెలంగాణ ప్రజలను వంచించిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

### బిజెపి ముసుగు రాజకీయాలను తరిమికొట్టాలి: కోదండరాం




మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలు వంచిస్తూ అమరుల త్యాగాలను, ఉద్యమ ఆకాంక్షలను మరిచి అక్రమ సంపాదన, ఆధిపత్య రాజకీయాల కొరకే తహతహలాడుతున్నాడనీ , మునుగోడు ఎన్నికల్లో కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం పిలుపునిచ్చారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ గెలుపుని కాంక్షిస్తూ శనివారం టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో తూప్రాన్ పెట్ నుండి నాంపల్లి వరకు నిర్వహించిన తెలంగాణ జన సమితి జనయాత్రలు ఆయన పాల్గొని నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఒక వ్యక్తి స్వార్థం కోసం ఎన్నికలను తీసుకొచ్చిందని టిఆర్ఎస్ పార్టీ తన ఆధిపత్యం నిరూపించుకుంటూ కొరకు ఈ ఎన్నికలను వ్యాపారంగా మార్చి అత్యంత ప్రజాస్వామికంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రెండు పార్టీలు ఓటర్లను వివిధ రూపాల్లో మభ్యపెడుతూ బేరాలుతున్నారని ఆయన విమర్శించారు. . స్థానిక, ప్రజా సమస్యలను ఈ ఎన్నికల్లో ఎజెండగా చర్చించకుండా కేవలం తమ ఆధిపత్యం కొరకు పరస్పర రాజకీయ విమర్శలతో పబ్బం గడుపు కుంటున్నారని ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్నటువంటి స్థానిక పరిశ్రమంలో స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో ఇరుపార్టిలు విఫలమైనాయని, వీరి వైఫల్యం మూలంగా చౌటుప్పల్ ప్రజలు కాలుష్య బారిన వడ్డారని ఆయన విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను నిర్ధారించడంలో ఈ రెండు పార్టీలు దొంగాటాడుతూ ఒకరినొకరు సహకరించుకుంటూ నల్లగొండ జిల్లా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజల వద్ద నుండి బలవంతంగా లాక్కున్న భూములకు నష్టపరిహారం చెల్లించకుండా చర్లగూడెం ప్రాంత ప్రజలను బెదిరిస్తునారని అన్నారు. చేనేత కార్మికులపై ప్రేమను వలుకబోస్తున్న ఇరువురు నాయకులు చేనేతపై జిఎస్టి ఎత్తివేయడంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ జన సమితి మాత్రమే మునుగోడు ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలబడిందని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని వదులుకొని పోయినటువంటి కెసిఆర్ కు తెలంగాణ ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని కోదండరాం విమర్శించారు . తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుట కొరకు తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు తెలంగాణ జన సమితి అభ్యర్థి పల్లె వినయ్ గౌడ్ ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు .నియోజక అభ్యర్థి పల్లె వినయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి తన కాంట్రాక్టుల కోసమే మునుగోడు ఉప ఎన్నిక ప్రజల మీద రుద్దాడని విమర్శించారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం తప్ప ఏనాడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉండే తాను నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మరియు అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అక్రమంగా రద్దు చేసిన దళితుల , గిరిజనులకు భూపట్టాలు ఇప్పిస్తానని తెలిపారు .ఈ యాత్ర లో జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, అంబటి శ్రీనివాస్,దర్మార్జున్, గోపగాని శంకర్రావు బైరి ,రమేష్ ఆశప్ప నిర్జన రమేష్ , కార్య దర్శులు, బొజ్జ కనకయ్య, ముక్కెర రాజు, నరసయ్య సలీం పాషా, లక్ష్మి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాన్నాల గోపాల్ రెడ్డి, మాంధ్ర మల్లయ్య , మారబోయిన శ్రీధర్ ,దేశపాక శ్రీను, స్రవంతి, పుష్ప నీల తుల్జా రెడ్డి, వె%శీ%కట్ రెడ్డి, ఆంజనేయులు ,శ్రీను నాయక్, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కూసుకుంట్ల కే మా మద్దతు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో వంజరి సేవా సంఘం

వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: తెలంగాణ రాష్ట్ర వంజరి సేవా సంఘం మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపింది. సంఘం నేతలు ఈరోజు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కొయ్యలగూడెం గ్రామ ఇంచార్జ్ శంభీపూర్ రాజుని కలిసి తీర్మాన పత్రాన్ని అందజేశారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, వంజరి సంఘం నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలు గ్రామాల యువకులు

వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలంలోని ఖైతాపురం, ఎల్లాగిరి, మందెల్ల గూడెం గ్రామాలలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే, చౌటుప్పల్ మండల ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీ లో చేరారు.



## కోరుట్ల బీజేపీ నాయకులు మునుగుడులో గడప గడప ప్రచారం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 29 : బీజేపీకి ఓటు వేస్తాం అని చెపుతున్న పెద్దమనిషి నాతో పాటు నాకుటుంభం మొత్తం బీజేపీకి ఓట్లు వేస్తాం అని చెపుతున్న పెద్దామనిషి. ధన్యవాదాలు తాత. మెల్లవాయి గ్రామంలో మేము వరుణ్ కుమార్ సూదవేని మహేష్ మడవేణి నరేష్ పోతుగంటి శ్రీ నివాస్ బింగి వెంకటేష్ ఎర్ర రాజేందర్ మెల్లవాయి గ్రామశాఖ కార్యకర్తలు గడప గడప ప్రచారంలో పాల్గొన్నారు

# మునుగోడులో రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యం



## అమిన్ పూర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు అంగారెడ్డి

వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం తథ్యమని అమిన్ పూర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు అంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 94, 95, 96లలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్, స్థానిక బిజెపి నాయకులకు చిలువేరు జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నిన చివరకు ప్రజల మద్దతుతో గెలిచేది బిజెపి అని అన్నారు. మునుగోడు ఉపఎన్నిక తరువాత రాష్ట్ర రాజకీయం ఒక చిత్రం మారిపోతుందని, 2023 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు వర్మ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అనిల్, యువ మోర్చా అధ్యక్షుడు శ్రావణ్, గిరిజన మోర్చా అధ్యక్షుడు అంకుష్, నాయకులు చిరంజీవి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది 5వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు



వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గం పరిధిలోని తంగడపల్లి గ్రామం 5వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రెటరీ చింతల గణేష్ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో 12 మందితో కలిసి చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రతిపక్షంతో అభివృద్ధి సాధ్యమా.. మరోసారి మోసం చేస్తున్న రాజగోపాల్ రెడ్డి**

**సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండండి.. మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి**




మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడారు మునుగోడు ఉపఎన్నికల గురించి ప్రజలు ప్రత్యేకంగా గమనిస్తున్నారని తగిన సమయంలో తగిన నిర్ణయం వెలిబుచ్చడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల కోట్లతో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలంగాణలోని ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం తప్పకుండా చేరి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు 18 వేల కోట్ల కాంట్రాక్టు కోసం మునుగోడు నియోజకవర్గ ఓటర్లను అమ్మి రాజగోపాల్ రెడ్డి ఉపఎన్నిక తెచ్చాడని ఆరోపించారు మునుగోడు ప్రజలను మరొకసారి మోసం చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు అని విమర్శించారు కెసిఆర్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో క్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు బిజెపి పాలనలో ఫ్లోరోసిస్ విముక్తికి ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదని అటువంటి పార్టీలో చేరి మళ్లీ ఏ ముఖంతో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో అలజడులు సృష్టించడానికి కుట్రలు పన్నుతుందన్నారు బలం లేని చోట కూడా ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రయత్నాలు చేయటం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్ట అన్నారు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగో లు చేయాలనుకోవడం తెలంగాణ సమాజం జీర్ణించుకోలేక పోతుందన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇంత నీ చా నికి ఒడి కట్టడం కేవలం బిజెపికి చెల్లిందన్నారు బిజెపి ఎన్ని కుట్రలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం పకడ్బందీగా తిప్పి కొడుతోందని హెచ్చరించారు మునుగోడు ఉప ఎన్నికల్లో అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు విచక్షణతో ఆలోచించి టిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అంతకుముందు మునుగోడు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు డప్పు కోలాటాల బృందాలతో బాణాసంచా చప్పుళ్ళతో కార్యకర్తల కోలాహలం మధ్య ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం జడ్పిటిసి సభ్యురాలు నారబోయిన స్వరూప రాణి మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నార బోయిన రవి ముదిరాజ్ పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమారస్వామి సోషల్ మీడియా విభాగం మండల అధ్యక్షుడు బండారు వెంకన్న బొడ్డు నాగరాజుగౌడ్ చాపల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అరేయ్ బిడ్డ సీట్లు మావే.. మేమేసే ఓట్లు మావే..

**అటు తీసుకోండి ఇటు తీసుకోండి బరా బర్ ఓటు మాత్రం ఏనుగేసుకోవాలి..**

**తల్లి లాంటి ఏనుగు గుర్తును గెలిపించండి..**

**తెగిస్తే తానిశలమైతాం భరిస్తే బానిసలమైతం..**

**బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : అరేయ్ బిడ్డ ఓట్లు మావే మేమెసే ఓట్లు మావే బహుజనుల కోసం పోరాడడానికి మునుగోడు గడ్డపై బిఎస్పి పోటీకి దిగిందని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీఆధ్వర్యంలో భారీ ర్యాలీని ప్రాచీన శివాలయం నుండి ప్రారంభించి సభా వేదిక స్థలికి చేరుకొని అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు గడ్డపై అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నాడు అన్నారు. ప్రగతి భవన్ నుండి 70 మీటర్లు కూడా నడవలేని కెసిఆర్ 70000 మందితో మీటింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసంమన్నారు. 8 ఏళ్ల నుండి మునుగోడు అభివృద్ధి చేయక ఇయాల దత్తకు తీసుకొని గడ్డి పీకుతావా అని ఎద్దేవా చేశారు. శివన్నగూడెం ముంపు కుటుంబాలకు భూములు ఇస్తానని మోసపలికి ఇప్పుడు ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు. గిరిజన అసైన్డ్ పోడు భూములను గుంజుకొని ఫారెస్ట్ అధికారులతో నానా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కాన్సిరాం సిద్ధాంతాలం నమ్ముకుని ఓట్లు మావి సీట్లు మావి అనే సిద్ధాంతాలతో బహుజన పార్టీ ముందుకు వస్తుందని పేర్కొన్నారు. మీరు తాపిచ్చి తినిపించి ఓటర్లను ప్రలోభం చేయడం కాదు బహుజన బిడ్డ ఇండ్ల కి రండి బువ్వ తినండి మా కాడ బువ్వంటే నీళ్లు తాగి పస్తులు ఉంటాం కానీ మీకు బువ్వ పెట్టి పంపుతాం అది బహుజన మా దయ గుణమన్నారు.అటు తీసుకోండి ఇటు తీసుకోండి బరా బర్ ఏనుగేసుకొనడన్నారు. ఈ దుర్మార్గులు 70 సంవత్సరాల నుంచి మనకు తాయిలాలిచ్చి మోసం చేసి కష్టాలు కన్నీళ్లు ఉన్న దగ్గర మనల్ని పెట్టి సంపద ఉన్న దగ్గర ఎక్కడ ఉన్నదో వాళ్ళున్నారు అని ధ్వజమెత్తారు. ఒకని మీద ఒకడు కోట్లు దొబ్బుకొని మీటింగ్లో మొరపెట్టుకుంటారు ఇంకోడు వచ్చి కోట్లు పెట్టి మునుగోడు అభివృద్ధి చేస్తాడు ఇదేనా మూడు కూడా అభివృద్ధి అని ప్రశ్నించారు బహుజన సమాజ పార్టీ ప్రజల కోసం ముందుకొచ్చింది ప్రజల సమస్యలను తీర్చడానికి వచ్చిందని అన్నారు మీ బిడ్డ మీ మండల బిడ్డ ఆందోజ్ శంకరాచారి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని తల్లి లాంటి ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో దొరల పాలనను దించి అవినీతికి కొంకారుస్తున్న కారు గుర్తుని ఓడగొట్టి బహుజన సమాజ పార్టీని మునుగోడులో గెలిపిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వచ్చే విధంగా బహుజన బిడ్డలు పోరాడాలని కోరారు. ఎంపీ రాంజీ గౌతమ్,అభ్యర్థి ఆందోజు శంకరచారి,బుడగగంజాల రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, జిల్లా అధ్యక్షులు పుదరి సైదులు,పార్టీ అధికార ప్రతినిధి వెంకట్ చౌహన్, సాంబశివ గౌడ్ కత్తుల పద్మ ఎలిజిబెత్ రాణి, నియోజకవర్గ అధ్యక్షులు లింగస్వామి, మునుగోడు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## కారు గుర్తుకే మన ఓటు.. ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్

వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఈరోజు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తో కలిసి తంగడపల్లి గ్రామంలోని 5, 6వ వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు సహాయం చేసే వ్యక్తి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాడు చౌటుప్పల్ లో మీడియాతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : చౌటుప్పల్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు సహాయం చేసే వ్యక్తి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు నవంబర్ 1 తేదీ తర్వాత మళ్ళీ కనబడరు, టీఆర్ఎస్ ఇచ్చే డబ్బులు తీసుకొని రాజగోపాల్ రెడ్డికి ఓటేస్తామని ప్రచారంలో ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారు, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అధిక మెజారిటీ తో గెలుస్తారు , మొయినాబాద్ ఫార్మ్ హౌస్ లో టీఆర్ఎస్ పెద్ద డ్రామా నడిపింది. ఎమ్మెల్యేల కొనుగోలు అంశం టీవీల్లో చూసి ప్రజలు టీఆర్ఎస్ పార్టీని ఛీ కొడుతున్నారు. కాయ్ రాజా కాయ్ లాగా డ్రామా నడిపేది టీఆర్ఎస్ పార్టీ యే, మళ్ళీ విమర్శించేది వాళ్లే.






## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం

**దేవరకద్ర బాలయ్య. బిజెపి రాష్ట్ర నాయకులు**

యాదాద్రి వార్త మిర్రర్: సగర ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని సగరుల నిర్దేశించి మాట్లాడుతూ సగరులు చట్టసభల్లో అడుగు పెట్టాలని ఆశించే ఏకైక పార్టీ బిజెపి అని ఉద్ఘాటించారు మన సగరులకు ఈటెల రాజేందర్ చేసిన సేవలు అనేకమని తెలుపుతూ జి ఓ నెంబర్ 29 రావడానికి కోకాపేట్ లో రెండు ఎకరాల భూమి రెండు కోట్ల రూపాయలు సాంక్షన్ చేయించడంలో వారి పాత్ర చాలా ఉందని తెలిపారు వచ్చే సాధారణ ఎన్నికల్లో మూడు నియోజకవర్గాలకు తగ్గకుండా సగరులకు ఎమ్మెల్యే టికెట్లను ఇవ్వాలని బాలయ్య సభాముఖంగా ఈటల రాజేందర్ ని అడిగారు



## ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

**బిజెపి నేత ఉప్పల లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ : హుజూర్నగర్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిన టిఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు రాజగోపాల్ రెడ్డి గెలుపుకు అందరూ కృషి చేయాలని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఈటెల రాజేందర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నేత ఉప్పల లింగస్వామి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి మహిళల ప్రచారం

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 29 : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం స్థానిక మహిళా నాయకురాళ్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు అని బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కర్మికొండ అశోక్ తెలియజేశారు దాదాపు 60 మంది మహిళలు స్వచ్ఛందంగా వచ్చి బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ప్రచారం చేశారు రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమని అశోక్ వెల్లడించారు

## టిఆర్ఎస్ బిజెపి వల్ల మునుగోడుకు పట్టింన మురికిని నేనే శుభ్రం చేస్తా.

**స్వతంత్ర అభ్యర్థి కందండి మణిపాల్ రెడ్డి**



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాపార లబ్ధి కోసమే వచ్చాయని టిఆర్ఎస్ పార్టీ మునుగోడుని ప్రభుత్వంలో ఉండి కూడా అభివృద్ధి చేయలేకపోయిందని ఈ రెండు పార్టీలు మునుగోడు పట్టించిన మురికిని నా కిటికీ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మునుగోడుకో అంటిన మురికిని నేనే శుభ్రం చేస్తానని అన్నారు



## పెద్దమ్మ ..నీకు పింఛన్ ఇచ్చే నీ పెద్ద కొడుకు కారు గుర్తుకు నీ ఓటు వెయ్యాలి టిఆర్ఎస్ నేత గుత్తా ప్రేమ్ చందర్‌రెడ్డి

యాదాద్రి వార్తమిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నారాయణపురం లో ఇంటింటి ప్రచారంలో వృద్ధులను కలిసి మీకు పింఛన్ ఇస్తున్న మీ పెద్ద కొడుకు కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆసరా పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు

# కేసీఆర్ నాయకత్వంలోనే మార్పు సాధ్యమయింది

**రేపటి కేసీఆర్ మునుగోడు బహిరంగసభ చారిత్రాత్మకం అవుతుంది**

**తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం**

**ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

**టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్: కేసీఆర్ నాయకత్వంలోనే మార్పు సాధ్యమయింది టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం నాంపల్లి మండలం స్వామివారి లింగోటం ఎంపీటీసీ పరిధిలో పలువురు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......రేపటి కేసీఆర్ మునుగోడు బహిరంగసభ చారిత్రాత్మకం అవుతుంది అని ఆయన తెలిపారు.తెలంగాణలో వచ్చిన మార్పు, అమలవుతున్న పథకాల మీద ప్రజలకు స్పష్టమయిన అవగాహన ఉన్నది అని ఆయన అన్నారు.మునుగోడులో ముఖ్యంగా తాగునీరు అందుతుండడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు అని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన మేలును మరిచిపోలేమని అంటున్న ప్రజలు అని ఆయన తెలిపారు.రాష్ట్రంలో అత్యధిక మందికి రైతుబంధు అందుతున్న నియోజకవర్గం మునుగోడు తొమ్మిది విడతలలో రూ.1041 కోట్లు ఇక్కడి రైతుల ఖాతాలలో జమయ్యాయి అని ఆయన తెలిపారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ మాదిరిగా దేశంలో ఎక్కడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది అని ఆయన తెలిపారు.ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో పాల్గొన్న డాక్టర్ రవినాయక్

దేవరకొండ అక్టోబర్ 29 వార్తా మిర్రర్ : భారత్ జోడో యాత్ర తెలంగాణలో మహబూబ్ నగర్ జిల్లా లో ధర్మాపూర్ నుండి జడ్చర్ల జంక్షన్ నుంచి ప్రారంభమైన భారత్ జూడో యాత్రలో కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర .. ఈ యాత్రలో టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి,మాజీ టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మధుయాస్కీ గౌడ్, డాక్టర్ రవి నాయక్ రాహుల్ గాంధీ తో పాల్గొన్నారు.. ఈ సందర్భంలో కొద్దిసేపు రైతుల గురించి, దేవరకొండ నియోజకవర్గం పోడు భూముల సమస్య గురించి,రైతులను కూలీల కాకుండా రైతును రాజును చేయడమే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యం అని అయన తెలిపారు.. రండి రైతు కోసం రాహుల్ గాంధీ తో కలిసి అడిగేద్దాం.తెలంగాణ ప్రజలందరూ కలిసి నవంబర్ ఏడో తేదీ వరకు జరిగే భారత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కల్వకుర్తి అసెంబ్లీ బరిలో రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

**కల్వకుర్తి నియోజకవర్గ యువత చూపు గోలి శ్రీనివాస్ రెడ్డి వైపు**

**గోలి శ్రీనివాస్ రెడ్డి సేవలను అధిష్టానం గుర్తించాలి**



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన గోలి శ్రీనివాస్ రెడ్డి 2023 లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుటకు సన్నాహకాలు సిద్ధం చేసుకుంటున్నారు. టిఆర్ఎస్ అధిష్టానం గోలి శ్రీనివాస్ రెడ్డికే సీటు కేటాయిస్తుందని అతని అనుచరులు గట్టి నమ్మకంతో పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి మండలంలో యువత గోలి నాయకత్వం వైపు ఆసక్తి కనబరుస్తున్నారు.

**"కెసిఆర్ పిలుపుతో టిఆర్ఎస్ లో చేరిక""**

2012లో ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరిన గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్టు ఆశించారు. కానీ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో టిడిపి పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరిన జైపాల్ యాదవ్ కి టికెట్ ఇచ్చారు. 2014 ఎన్నికల్లో జైపాల్ యాదవ్ పోటీ చేసి ఓడిపోయారు. 2014 నుండి 2018 వరకు నియోజకవర్గంలో గోలి శ్రీనివాస్ రెడ్డి పర్యటిస్తూ ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించారు. ప్రతి మండలంలో తనకంటూ అనుచర గణాన్ని ఏర్పరచుకున్నారు. అనంతరం 2018 లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో పార్టీ ఆదేశాల ప్రకారం జైపాల్ యాదవ్ తరఫున ప్రచారం చేసి విజయం సాధించారు. అధిష్టానం గోలి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో జైపాల్ యాదవ్ గెలుపు కోసం ఎంతగానో కష్టపడ్డారు గోలి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చనే ఊహాగానాల నేపథ్యంలో గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి టిఆర్ఎస్ పార్టీ టికెట్ దక్కుతుందని ధీమాతో ఉన్నారు. యువత సైతం కల్వకుర్తి టిఆర్ఎస్ టికెట్ గోలి శ్రీనివాస్ రెడ్డికే దక్కాలని ఆశిస్తున్నారు.

**"యువత మద్దతు.....**

కల్వకుర్తి నియోజకవర్గం లోని యువత చూపు గోలి శ్రీనివాస్ రెడ్డి వైపు మళ్ళింది. ప్రతినిత్యం యువతను కలుస్తూ రాజకీయాల్లో చురుకుగా ఉండాలని భరోసా కల్పిస్తూ యువత హృదయాలను గోలి శ్రీనివాస్ రెడ్డి గెలుస్తున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ గోలి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందని యువత గట్టి నమ్మకంతో ఉన్నారు.

**"పదవి ఆశించకుండా పనిచేస్తున్న నేతగా గుర్తింపు"**

2012లో టిఆర్ఎస్ పార్టీలో చేరిన అప్పటినుంచి పార్టీలో ఎలాంటి పదవులు ఆశించలేదు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్ దక్కి అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో చేజారింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ తనకే దక్కుతుందని గోలి శ్రీనివాస్ రెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పార్టీని బలోపేతం చేస్తూ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. గోలి శ్రీనివాస్ రెడ్డి సేవలను గుర్తించి అధిష్టానం టికెట్టు ఇస్తుందా లేదా వేచి చూడక తప్పదు. వాస్తవంగా ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేస్తున్న గోలి శ్రీనివాస్ రెడ్డికే ఎమ్మెల్యే టికెట్ దక్కాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు

## దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన పద్మశ్రీ,కిన్నెర వాయిద్య కళాకారుడు మొగులయ్య

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ : దేవరకొండ ఆర్టీసీ డిపోను కిన్నెర వాయిద్య కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్య శనివారం సందర్శించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ మొగులయ్యను సదరంగా ఆహ్వానించారు. అనంతరం డీఎం సూచన మేరకు ఆర్టీసీ బస్ స్టేషన్ లో మొగులయ్య తన కళ ద్వారా ప్రజలను ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. ఆర్టీసీ సంస్థ ప్రయాణీకుల కోసం ఎన్నో మెరుగైన సౌకర్యాలు, సురక్షిత ప్రయాణం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులకు,దివ్యాంగులకు మెరుగైన సౌకర్యాలు ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజా రవాణా అయిన మన ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సంస్థను కాపాడుకోవాలని డీఎం రాజీవ్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు





## హైదరాబాదులో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండల్ జనగాం గ్రామ పంచాయతీకి చెందిన వారు హైదరాబాద్ లోని నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి టిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించి వివరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మాడుగుల మండల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి జనగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పైప్లైన్ రిపియర్ చేయిస్తున్న కౌన్సిలర్

భువనగిరి అక్టోబర్ 29 వార్త మిర్రర్ భువనగిరి పట్టణంలో 8వ వార్డు జంఖన్నగూడెం నుండి సితనగర్ దారిలోని పైప్ లైన్ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు సహకారంతోనే రిపేర్ చేయిస్తున్న ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం వారం రోజులుగా వాటర్ రాక ప్రజలు ఇబ్బంది పడుతుంటే మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్ళగానే వెంటనే పరిష్కరించారు అని వార్డు ప్రజలకు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబితాగోపాల్, పాపయ్య, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది ,పాల్గొన్నారు.



## షాప్‌లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక దాడులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 29 : కోరుట్ల పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాలు, మాంసం విక్రయ దుకాణాలు మరియు ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్ ను స్వాదీనం చేసుకొని జరిమానాలు విధించడం జరిగింది. అంతేకాకుండా బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేశ్వర్ గౌడ్

దేవరకొండ అక్టోబర్ 29 వార్త మిర్రర్ : శ్రీ యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దేవరకొండ 9 వ వార్డు కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్ & దేవరకొండ జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ శనివారం నాడు యాదాద్రి జిల్లా లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయంలో వేద పండితులతో ప్రత్యేక పూజ నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్ & దేవరకొండ జడ్పీటీసీ మరుపాకుల అరుణ సురేష్ గౌడ్ కుటుంబ సమేతంగా పూజలో పాల్గొన్నారు.



## బిజెపి మరియు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 29 : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన పుట్టపాక గ్రామ బిజెపి యూత్ నాయకులు కుక్కల వినోద్, కుర్రి శేఖర్, కుర్రి స్వామి, ఈదుల నరేష్, సుక్క అరవింద్, కాంగ్రెస్ పార్టీ నుంచి కొంగరి చిన్న కృష్ణ కొంగరి పెద్ద కృష్ణ టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వీరందరిని మంత్రి కొప్పుల మరియు కోరుట్ల ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి టిఆర్ఎస్పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్‌లోకి స్వాగతించడం జరిగింది



## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలు వెపించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మునిషి పాలిటీ పరిధిలోని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 5 సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సందీప్,వైద్య ఆరోగ్య సిబ్బంది ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు.గణేష్,హసన్,షఫీబాబా,తాంద్ర శేఖర్,పాలాది శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు



## మైనార్టీ గురుకులాన్ని సందర్శించిన ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి అక్టోబర్ 29 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తాం అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం కల్పించాలి అని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకళ యువజన కాంగ్రెస్ నేతలు మంగ్య నాయక్ , ఏకుల సురేష్ , సుమన్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కో–ఆర్డినేటర్ యం.డి. ఖదీర్, రామావత్ సేవ నాయక్,కార్తిక్, నాగేష్, నాగేంద్ర, రవీందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## జోడ యాత్రకు బయలుదేరిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చీకుముంతల గ్రామంలో జోదయాత్రకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో గుజ్జుల మహేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జోడేయాత్రకు బయలుదేరడం జరిగింది



## కార్తీక మాసం సందర్భంగా వ్రతం చేస్తున్న ప్రజా సేవకుడు జనహృదయనేత పాపిశెట్టి రాము

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ పట్టణంలో జన హృదయ నేత పాపిశెట్టి రామ్ కుటుంబంతో కలిసి వ్రతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనహృదయనేతను కన్న తల్లిదండ్రులు అక్కలు బావలు అన్నా వదినలు పిల్లలు సత్యనారాయణ స్వామి ప్రవక్త వింటూ వారిలో నిలమై పూజించడం జరిగింది



## జోడో యాత్రకు బయలుదేరిన ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి అధ్యక్షుడు

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 29 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం పరిధిలో కాంగ్రెస్ ప్రజానేత ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి సభ్యులు కర్తాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు జోడయాత్రను విద్యావంతం చేయడానికి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనుచరులు పాల్గొన్నారు



## మీసాల వెంకులు భౌతిక కాయానికి ఘన నివాళి

హుజూర్ నగర్ అక్టోబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ టీఆర్ఎస్ పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ మీసాల శరత్ తండ్రి మాజీ వార్డు మెంబర్ మీసాల వెంకులు స్వర్గస్తులైనారని తెలుసుకుని చరవాణిలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ నేనున్నానని భరోసా కల్పించిన శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి . టీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వారి మృతికి సంతాపం తెలియజేస్తూ భౌతిక కాయానికి పూల మాలతో ఘన నివాళి అర్పించిన టీఆర్ఎస్ పట్టణ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు పిఏ సిఎస్ డైరెక్టర్ మీసాల శ్యాం సుందర్, హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు , మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ గొట్టే రామయ్య , టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, చింత్రియాల నాగయ్య, మహ్మద్ జానీ, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్, యువజన నాయకులు కస్తాల కృష్ణ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## రోటరీ క్లబ్ఆఫ్ సెంట్రల్ ఆధ్వర్యంలో గ్రీజర్ రూమ్ హీటర్ ను పంపిణీ

భువనగిరి (వార్త మిర్రర్ ) రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ ఆధ్వర్యంలో శనివారం రోజు సద్ది వెంకటరెడ్డి అధినేత, వివేరా గ్రూప్ ఆఫ్ హెూటల్స్, భువనగిరి, నార్కట్పల్లి దాతృత్వంలో భువనగిరి పట్టణం, విద్యానగర్ లో గల శిశు గృహ లో గల చిన్నారుల రోజువారి అవసరాల నిమిత్తము మరియు చలికాలం నుండి చిన్నపిల్లల రక్షణ కొరకు రూ. 12000 విలువ గల గ్రీజర్ మరియు రూమ్ హీటర్ ను బండారు జయశ్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా శిశు సంక్షేమ చైర్ పర్సన్, పులిగుజ్జు సైదులు జిల్లా బాలల పరిరక్షణ అధికారి కు అందజేసిన సద్ది వెంకటరెడ్డి అధ్యక్షులు, డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ తెలంగాణ రీజియన్ ఈకార్యక్రమంలో పాల్గొన్న గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి అసిస్టెంట్ గవర్నర్, మాజీ అధ్యక్షులు దిడ్డి బాలాజీ, ఫకీర్ కొండల్ రెడ్డి కార్యదర్శి,శిశు గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు: సవాళ్లు అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయండి

### కొండమడుగు నర్సింహజిల్లా ప్రధాన కార్యదర్శి



భువనగిరి అక్టోబర్ 29 వార్త మిర్రర్ : నవంబర్ 15 న రవీంద్రభారతి, హైదరాబాద్ లో గ్రామీణ ఉపాధి చట్టం అమలు – సవాళ్లు అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, మెట్లు, ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ రకాల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 15న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ ను జయప్రదం చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులతో కలసి గోడ పత్రికను, ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ 2014 సంవత్సరం కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర చెస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి ముప్పై లక్షలకు పైగా కూలీలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించు కుంటున్నారని అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి నిధులు తగ్గిస్తూ దేశవ్యాప్తంగా నిరుపేదలకు ఆదాయము, ఆహార భద్రత కల్పిస్తున్నా చట్టాన్నె రద్దు చేసే కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉదయం పది గంటలకు మరియు సాయంత్రం ఐదు గంటలకు రెండుసార్లు కూలీలు పని ప్రదేశంలో ఫోటోలు దిగి అప్ లోడ్ చేయాలని, ఎండాకాలం ఎనిమిది గంటలు పనిచేయాలని, పని ప్రదేశాల్లో మౌలిక సమస్యలు పరిష్కారం చేయకుండా, పెండింగ్ వేతనాలు చెల్లించకుండా, మెటీరియల్ పేమెంట్ ను పెంచి కూలీలను తగ్గిస్తూ పని భారం పెంచి, పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతూ ఉపాధి హామీ పనులకు కూలీలు రావద్దు అనే కుట్రలను కూడా ప్రభుత్వం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించినారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వేతనము రూ.600 ఇవ్వాలని, మేట్లకు గుర్తింపు కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించి, జీతభత్యాలు పెంచాలని కోరుతూ చట్ట పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , కేరళ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మరియు లోకల్ బాడీస్ శాఖ మంత్రివర్యులు ఎంబి రాజేష్ , అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సెమినారును జయప్రదం చేయాలని నర్సింహ తెలియజేసినారు . ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి కూకుట్ల చొక్కకుమారి, గ్రామ నాయకులు కొండా అశోక్, కూకుట్ల కృష్ణ, జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులు రాంపల్లి సోములు, కొండమడుగు చంద్రయ్య,పుల్లెల్ల శ్రీలత, ఎడ్ల ఐలమ్మ, కల్లెం కలమ్మ , మెరుగు లక్ష్మమ్మ , ఆకుల ధనలక్ష్మి , మెరుగు పోచమ్మ , దేశెట్టి కలమ్మ , కొండ బాలమణి, పుల్లెల ఇందిరమ్మ , జక్కుల మంగమ్మ , ఎడ్ల మమత, జక్కుల పద్మమ్మ , కూకుట్ల మల్లమ్మ , పరిషమైన లక్ష్మి ,గౌటి అన్నపూర్ణ , ఎడ్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గారు ప్రభుత్వ భూములను కాపాడండి కేటీఆర్ కు సీపీఐ నాయకుల పోస్ట్ కార్డు ఉద్యమం

వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ సర్కిల్ : పోస్టు కార్డ్ ఉద్యమం చేస్తున్న రాష్ట్ర మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నేడు సీపీఐ ఆధ్వర్యంలో గాజులరామరం లో జరుగుతున్న భూకబ్జాలను అరికట్టి కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ పై ప్రజల్లో ఏర్పడ్డ చెడు అభిప్రాయాన్ని పోగొట్టుకోవలని తెలుపుతూ నేడు సీపీఐ కార్యకర్తలతో పోస్టు కార్డులను షాపూర్ నగర్ పోస్టు కార్యాలయంలోని డబ్బాలో వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ గాజులరామరం లోని సర్వే నెంబర్ 329,342,326,307 లలో గల ఎకరాల భూమిని స్థానిక టిఆర్ ఎస్ నాయకులు పేద ప్రజలకు లక్షల్లో అమ్ముకుంటు మోసం చేస్తున్నారని,అటు ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారికి,స్థానిక ఎమ్ ఆర్ ఓ గార్లకు అనేక సార్లు వినతి పత్రం ఇచ్చినా కూడా కబ్జాలు అగట్లేదని పోస్టు కార్డులో రాసారు. అదే విదంగా ఈ కబ్జాలు ఊరికే కావట్లేదు దీని వెనుకాల ప్రభుత్వ పెద్దల హస్తం,అదే విధంగా స్థానిక శాసనసభ్యులు మద్దతు కూడా ఉందని ప్రచారంలో ఉంది. కబ్జాలను అరికట్టడానికి వెళ్తే మేము బయపడుతున్నామని సాక్షాత్తు స్థానిక ఎమ్ ఆర్ ఓ సమాదానం ఇస్తున్నారంటే కబ్జాదారుల ఆగడాలు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని కావున మీరు తక్షణమే స్పందించి అధికారులకు రక్షణ కల్పించి ప్రభుత్వ భూములను కాపాడాలని



,ఇండ్లు లేని వారికి స్థలాలను పంచాలని కోరారు, కబ్జాలు అరికట్టి, కబ్జాదారులను శిక్షించి చిత్తశుద్ధిని చాటాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరనాథ్,సీపీఐ నాయకులు శ్రీనివాస్, పీటర్, ప్రసాద్ నాయక్,రాజు పాల్గొన్నారు.



## దారపు ఎర్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన కౌన్సిలర్:చెన్నై స్వాతి మహేష్

భువనగిరి అక్టోబర్ 29 వార్త మిర్రర్ భువనగిరి పట్టణం 17వ వార్డు శ్రీరాంనగర్ కు చెందిన దారపు ఎర్రమ్మ అనారోగ్య కారణాలతో పరమపదించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న నిరంతర వార్డ్ అభివృద్ధి ప్రధాన అంశముగా ఏనలేని సేవలు చేస్తున్న ప్రజల మహిళ 17 వ వార్డు సేవకురాలు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది అంత్యక్రియల నిమిత్తం తన ఆర్థిక సహాయంతో ఐదు వేల రూపాయలుఆ కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ దారపు నాగరాజు తోటయ్య వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శనగరపు శీనును పరామర్శించిన డాక్టర్ మడికొండ శీను

పరకాల : వార్త మిర్రర్ : బీఆర్ఎస్ పరకాల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్ గత పదిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియగానే శనివారం భూపాలపల్లి జిల్లా జంగేడు గ్రామంలో శనిగరపు శ్రీనివాస్ ను పరామర్శించి, తన ఆరోగ్య సమస్యలు తెలుసుకుని అధైర్యపడవద్దని, మంచిగా ఆరోగ్యంగా ఉండాలని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, కౌన్సిలర్ ఏకు రాజు, నాయకులు బట్టు రవి, దేవు శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, మేకల దేవయ్య, చేరిపెల్లి శంకర్, గడ్డం రమేష్, ఎకు రఘుపతి, డబ్బాలు రవి, మంద విజేందర్, చేరిపెల్లి రాజేందర్, బొచ్చు సుగుణకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి రాష్ట్ర మహాసభలకు విరాళాలు అందజేస్తున్న కొండమడుగు, బీబీనగర్ సెక్టార్ల అంగన్వాడీలు

### అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి డిమాండ్



భువనగిరి అక్టోబర్ 29 వార్త మిర్రర్ :నవంబర్ 20, 21 తేదీల్లో భువనగిరి లో జరుగనున్న అంగన్వాడి యూనియన్ (సిఐటియు) 4 వ రాష్ట్ర మహాసభల జయప్రదం చేయడం కోసం కొండమడుగు, రోజున యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి కి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ అయిన భువనగిరి లో అంగన్వాడీ యూనియన్ 4 వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఎంపిక చేయబడ్డ 500 మంది ప్రతినిధులు రానున్నారని తెలిపారు. రెండు రోజుల పాటు వారికి భోజనం, బస తదితర సౌకర్యాలు కల్పించాల్సియున్నదన్నారు. మహాసభ ప్రారంభం రోజున బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజు టీచర్లు, ఆయాలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఐసిడిఎస్ రక్షణ కోసం రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుం దన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మాదిరిగా అంగన్వాడీ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న, యూనియన్ నాయకులు షాహెద, శోభ, శారద, పద్మ, హైమవతి, పద్మ, సరస్వతి, బాలమణి, రాధిక, ధనలక్ష్మి, నాగలక్ష్మి, వరమ్మ, భాగ్య, శ్యామల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

### పోటెత్తిన భక్తులు.. శివస్వాముల ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ అక్టోబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్‌లో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శనివారం నాగుల పంచమి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివ పార్వతి పీఠం గురు స్వామి యరగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో శివ మాలదారులు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులయ్య గుడి వద్ద ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గుడి వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుంట చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో గుడి వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు .పుట్టలో పాలు గుడ్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు యరగాని గురవయ్య, జక్కుల శంబయ్య, బెల్లంకొండ అమర్, తుమ్మల శ్రీనివాస్, వట్టికూటి వెంకటేశ్వర్లు, పిన్నెని సంపత్, దొంతగాని రాజా రమేష్, బెల్లంకొండ రమేష్, సిద్దు ,రవి, కొండలు తదితర స్వాములు పాల్గొన్నారు





## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు పోటెత్తిన భక్తులు ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ అక్టోబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మండల పరిధిలో లింగగిరి సర్వారంగ్రామంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శనివారం నాగుల పంచమి వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కడియాల నాగరాజు ఆధ్వర్యం లో ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులయ్య గుడి వద్ద ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గుడి వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుంట చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో గుడి వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు .పుట్టలో పాలు గుడ్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పులిహోర అన్నదానం పెద్దలు చిన్నలు భక్తులు ప్రజలుతదితర పాల్గొన్నారు



## చెంచు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన: ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

రేగొండ : వార్త మిర్రర్ : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో పురస్కరించుకొని శనివారం పోలీసుల ఆధ్వర్యంలో రేగొండ మండలంలోని చెంచుపల్లి వృద్ధులకు చలికాలం సమీపిస్తున్న కారణంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ చలికాలం సమీపిస్తున్న కారణంగా నిరుపేదలైన చెంచు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎందరో పోలీసులు అమరవీరుల ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చెంచులో తదితరులు పాల్గొన్నారు.



## రండి వేలాదిగా భారత్ జోడో యాత్రలో పాల్గొందాం: కాట శ్రీనివాస్ గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 29 పటాన్ చెరు నియోజకవర్గం : తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2న పటాన్ చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా మాజీ కార్పొరేటర్ సపాన నివాసంలో పటాన్ చెరు పట్టణ ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమావేశం అయ్యారు, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్తకర్త తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు, అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రలో పాల్గొనేలా కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, సామయ్య, మాజీ సర్పంచ్ జయమ్మ, సంజీవ రెడ్డి, చిన్న ముదిరాజ్, రాజశేఖర్, యువరాజ్, తోషిబా సంజీవ, జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొల్ల కురుమలు టిఆర్ఎస్ గెలుపు దిశకు సహకరించాలి

మునుగోడు. వార్త మిర్రర్ : దూదిమెట్ల బాలరాజు యాదవ్ మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల పరిధిలోని దుబ్బ కాలువ గ్రామ గొల్ల,కురుమల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గొల్ల కురుమ బంధువులతో ఆప్యాయంగా ముచ్చటించి, కే.సి.ఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి టి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగ భూషణం యాదవ్ గోర్ల,మేకల సంఘం అధ్యక్షుడు అయోధ్యా యాదవ్, సాధు బిక్షమయ్య,ఉప సర్పంచ్ కొండ వెంకన్న,సుగుణకర్ యాదవ్ ,కొమురయ్య,ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు,కౌన్సిలర్ వలరాజు,బండారి శంకర్ కురుమ కమ్మలపల్లి యాదగిరి, దొటి స్వామి,కొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..

## రూము కట్టు అమ్మకానికి పెట్టు

### కబ్జాదారుల కోరల్లో ప్రభుత్వ భూములు

### కబ్జాదారులకు కొమ్ముకాస్తారా లేక కబ్జాలపై చర్యలు తీసుకుంటారా అధికారులారా



వార్త మిర్రర్ అక్టోబర్ 29 కుత్బుల్లాపూర్ సర్కిల్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట సర్వేనెంబర్ 348/1 పోలీస్ స్టేషన్ ఎదురుగా షిరిడి హిల్స్ రోడ్ నెంబర్ 32 ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నా, అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు అక్రమ నిర్మాణాలపై పలు దినపత్రికలలో కథనాలు వచ్చినా, స్పందన మాత్రం కరువైంది. ఇకనైనా అధికారులు భూ కబ్జాలపై స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అనేదానిపై వేచి చూడాల్సిందే మరి.

## అమీన్ పూర్ గ్రామంలో ఘనంగా సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్





వార్త మిర్రర్ అక్టోబర్ 29 అమీన్ పూర్ సర్కిల్ : దీపావళి పండుగ సందర్భంగా అమీన్ పూర్ గ్రామంలో యా దవులు ఎంతో భక్తి శ్రద్దలతో ఆరాధ్యంగా నిర్వహించిన సదర్ సమ్మేళనంలో దున్నపోతులను అందంగా అలంకరించి వాటి తో విన్యాసాలు చేయించడం అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ సదర్ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, నాయకులు శశిధర్ రెడ్డి, సుధాకర్, ప్రకాష్, దుద్యాల రవీందర్, సత్యనారాయణ, మన్నె రవీందర్, రమేష్, మహేష్, నరసింహ, దశరథ్, జి నరసింహ, లక్ష్మణ్, టి అశోక్, రత్నాకర్, నందు, ఎస్ అశోక్, కిట్టు, అరవింద్, యూత్ కాంగ్రెస్ నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కేసీఆర్ ప్రజల్ని ఏ మొఖం పెట్టుకొని ఓట్లడుగుతాడు

### చేనేత , బీసీ వర్గాల హామీల అమలుపై చర్చకు సిద్ధమా ?

### రాజకీయాలే తప్ప ప్రజా శ్రేయస్సుపై దృష్టిలేని పాలకులు! ప్రజలు ఇకనైనా మేల్కొనాలి

### దాసు సురేశ్ - కన్వీనర్ బీసీ రాజ్యాధికార సమితి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 29 :మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా రేపు చండూర్ లో భారీ బహిరంగ సభకు హాజరు కానున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ మొఖం పెట్టుకొని మునుగోడులో ప్రజల్ని ఓట్లడుగుతాడని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ ప్రశ్నించారు.. ఇప్పటి వరకు కేసీఆర్ నెరవేర్చని చేనేత , బీసీ వర్గాల హామీల అమలుపై చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమా అని ప్రశ్నించారు.. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించకుండా బీసీ వర్గాలను ప్రధాన పార్టీలు ఏ మేరకు గౌరవిస్తున్నాయో ఒక సారి మునుగోడు ప్రజలు ఆలోచించాలన్నారు. స్థానికంగా నెలకొన్న ఫ్లోరోసిస్ బాధితుల సమస్యలు ,నిరుద్యోగుల సమస్యలు , పెరుగుతున్న ధరలు , యువతకు తగ్గుతున్న ఉపాధి అవకాశాల పట్ల ప్రభుత్వం తమ భాద్యతను ఎందుకు విస్మరిస్తున్నదో కేసీఆర్ ప్రజలకు తెలపాలన్నారు..ఈ సమస్యలు పరిష్కరించకుండా కేసీఆర్ బీసీ ల ఓట్లు ఎలా అడుగుతారో సమాధానం చెప్పాలని దాసు సురేశ్ డిమాండ్ చేశారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న 150 మంది చేనేత బాధిత కుటుంబాలను నేటికీ పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వం ఆ కుటుంబాల ఓట్లును ఎలా అడుగుతారని ప్రశ్నించారు...బాధిత కుటుంబాలను 10 లక్షల ఎక్స్ గ్రేషియా , సొంత ఇంటిని కల్పించాలన్నారు. ఆత్మహత్య బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వానికి అయ్యే ఖర్చు కేవలం కేవలం 20 కోట్ల రూపాయలే నన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు.. నేతన్నలకు 100 యూనిట్ల ఉచిత కరెంటు, చేనేత బంధు ప్రకటించి సహకార సంఘ ఎన్నికలను వెంటనే నిర్వహిస్తామని హామీనియ్యాలన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎలే చంద్రశేఖర్,చాపర్తి కుమార్ గాడ్గే,దుడుగు నర్సింహ,కిషోర్,శివ,రాకేష్, లక్ష్మమ్మ,ధనలక్ష్మి,నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్తాఫా,విజయ్ రాథోడ్

వార్త మిర్రర్ జడ్చర్ల : మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మద్దతుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి జోరుగా ప్రచారం చేస్తున్నట్లు ముస్తాఫా విజయ్ రాథోడ్ తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాక ముందు నల్లగొండ ప్రాంతం మొత్తం ఫ్లోరైడ్ వ్యాధితో అనేకమంది వ్యాధి బారిన పడేవారు, ఇప్పుడు మన తెలంగాణ రాష్టం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుతం మిషన్ భగీరథ పథకం తెచ్చి ఇంటిటికి స్వచ్ఛమైన నీరు అందించి ఫ్లోరైడ్ బారిన పడకుండా కాపాడిన ఘనత కేవలం టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది అని ముస్తాఫా,విజయ్ రాథోడ్ అన్నారు ఎన్నో సంక్షేమ పథకాలు,ఆసరా పింఛన్,రైతు బంధు,రైతు బీమా,కల్యాణలక్ష్మీ లాంటి గొప్ప పథకాలు తెచ్చిన ఘనత కేవలం తెలంగాణ లో ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది.. అందుకే తెరాస పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్తాఫా,విజయ్ రాథోడ్ ప్రజలకు విన్నవించారు






## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన అజామోని నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది. విషయన్ని TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి తెలియజేయగ ఆయన వెంటనే స్పందించి, ప్రగాఢ సానుభూతి తెలిపి యువసేన సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమ్మిత్తం 5000/- రూపాయల ఆర్థిక సాయన్ని అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్ కాశన్న, సుధాకర్, శేఖర్, నర్సింహులు, నరేష్, చెన్నయ్య, లచ్చిరాం, TRS నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సమంతకు మయోసైటిస్

హైదరాబాద్ : ప్రముఖ హీరోయిన్ సమంత అరుదైన కండరాల వ్యాధి 'మయోసైటిస'తో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఇన్‌స్టాగ్రామ్‌లో శనివారం వెల్లడించారు. కొన్ని నెలల నుంచి ఆ వ్యాధికి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తిస్థాయిలో కోలుకోవడానికి సమయం పడుతుందన్నారు. 35 ఏళ్ల సమంత అనారోగ్యంపై కొన్ని రోజులుగా కథనాలు వస్తున్నాయి. వీటిపై ఇప్పటివరకు ఆమె నేరుగా స్పందించలేదు. తాజాగా ఆమె నటించిన 'యశోద' సినిమాకు డబ్బింగ్ చెబుతూ.. చేతికి సైలైన్‌తో ఉన్న ఫొటోను షేర్ చేశారు. "నేను మయోసైటిసకు గురైనట్లు కొన్ని నెలల కిందట తెలిసింది. కోలుకున్నాక మీ అందరికీ చెప్పాలని భావించాను. త్వరలో కోలుకుంటానని నమ్మకం ఉంది" అని సమంత పోస్ట్ చేశారు. మయోసైటిస్.. ఇదో మయాదారి జబ్బు. దీనిని గుర్తించడం కొంచెం కష్టం. ఈ వ్యాధి లక్షణాలతో తమ వద్దకు రోజుకొకరు వస్తున్నట్లు రుమటాలజిస్టులు వెల్లడించారు. సమంత మయోసైటిసతో బాధపడుతున్నట్లు ప్రకటించడంతో అసలేమిటీ వ్యాధి అనే చర్చ జరుగుతోంది. ఇది కండరాల వాపునకు సంబంధించిన జబ్బు, ఎక్కువగా మహిళలు, చిన్న పిల్లల్లో వస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకర కణజాలం మీద దాడి చేయడం (ఆటో ఇమ్యూనిటీ డిజార్డర్) వల్ల ఈ వ్యాధికి గురవుతారని, దీనిలో పాలి, డెర్మటో, ఇన్‌క్లూజన్ బాడీ మయోసైటిస్ వంటి పలు రకాలున్నాయని తెలిపారు. 'పాలి మయోసైటిస్ బాధితులు ఏ కాస్త చిన్న పనిచేసినా నీరసానికి గురవుతారు. కండరాలు విపరీతంగా నొప్పి పెడతాయి. అకస్మాత్తుగా కిందపడిపోతారు. మోకాలిపై భాగం, తుంటి చుట్టూ, తొడలు బలహీనంగా మారుతాయి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038